వరజురాగము - 15 - వ మేళకర్త జన్యము - మిశ్రమలఘుతాళము

ప. త్రిలోకమాతా నన్ను బ్రోవు కరుణను
దినదినమికను బ్రోవుము అంబ ॥త్రి

అ. విలోకింపుము పదయ నన్ను చల్లని
వీక్షించి క్షణమున కామాక్షి ॥త్రి

చ. నిన్ను నమ్మి యుండగ శ్రమపడవలెనా
నే నెందు గాన దిక్కు నిన్ను వినా
ఘనముగా కోరికల కోరి కోరి యేమి
కానక ఖిన్నుడైతి ధన్యుసేయ ॥త్రి

చ. జపము లెఱుగనే తపము లెఱుగనే
చపలచిత్తుడను సతతము కృపకు
పాత్రుడనుచు వేడెదను నిను
కీర్తించియెట్టైన నీ బిడ్డయని ॥త్రి

చ. మరువక నిన్ను నే మది తలచగను
మన్నించి వెఱవకు మనరాదా
శరణనే సుజనులపాలి కల్ప వ
ల్లి శంకరీ శ్యామకృష్ణ సోదరీ ॥త్రి

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/